Registered No. HSE/49. [Price : Rs.1.00 Paise

RIGHT TO INFORMATION

ఆంధ్రప్రదేశ్ రాజపత్రము

# THE ANDHRA PRADESH GAZETTE

## PART IV-A EXTRAORDINARY
## PUBLISHED BY AUTHORITY

No. 30] AMARAVATI, WEDNESDAY, 2nd DECEMBER, 2020.

## ANDHRA PRADESH BILLS

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The following Bill was introduced in the Andhra Pradesh Legislative Assembly on 2nd December, 2020.

### L. A. BILL No. 30 of 2020.

**A BILL FURTHER TO AMEND THE ANDHRA PRADESH ELECTRICITY DUTY ACT, 1939.**

Be it enacted by the Legislature of the State of Andhra Pradesh in the Seventy first year of the Republic of India as follows, -

1. (1) This Act may be called the Andhra Pradesh Electricity Duty (Amendment) Act, 2020. *Short title and commencement*

   (2) It shall come into force on such date as the State Government may, by notification, appoint.

2. In the Andhra Pradesh Electricity Duty Act, 1939 (hereinafter referred to as the Principal Act), in section 2, for sub-clause (i) of clause (b), the following shall be substituted, namely,- *Amendment of section 2. Act No.5 of 1939.*

   "(i) a person who has been granted a license under section 14 of the Electricity Act,2003;" *Central Act No.36 of 2003.*

3. In section 3 of the Principal Act, in sub-section (1), for the words "a duty calculated at the rate of six paise per unit of energy", the words "a duty calculated at the rate notified by the State Government from time to time for different consumer categories", shall be substituted. *amendment of section 3.*

## STATEMENT OF OBJECT AND REASONS

Prior to enactment of the Electricity Act, 2003, the Electricity Supply Industry was governed by three enactments namely, the Indian Electricity Act,1910, the Electricity (Supply) Act,1948, the Electricity Regulatory Commissions Act,1998.

The Indian Electricity Act, 1910 created the basic framework for the electric supply industry in India which was then in its infancy. The Act envisaged growth of the electricity industry through private licensees and it provided for licensees who could supply electricity in a specified area. It also created the legal frame work for laying down of wires and other works relating to the supply of electricity.

With the policy of encouraging private sector participation in Generation, Transmission and Distribution and the objective of distancing the regulatory responsibilities from the Government to Regulatory Commissions, the need for a new legislation to replace the existing electricity laws arose. The Electricity Bill, 2001 passed by both the Houses of Parliament and received the assent of the His Excellency President of India on 25th May, 2003 and came on the Statute Book as "The Electricity Act,2003 (36 of 2003). As a result, the Indian Electricity Act,1910, the Electricity (Supply) Act,1948, the Electricity Regulatory Commissions Act, 1998 were repealed accordingly.

An Act for the levy of a duty on certain sales and consumption of electrical energy by Licensees in the State of Andhra Pradesh is in force since 01-04-1939. Sub section (b)(i) of section 2 of the Andhra Pradesh Electricity Duty Act, 1939 defines the Licensee as "Any person including a company or a local authority Licensed under Part-II of the Indian Electricity Act, 1910 to supply energy or any person including a company or a local authority who has obtained the sanction of the State Government under Section-28 of the Act to supply energy". This Licensee definition is in line with the repealed Indian Electricity Act, 1910 (section 3-grant of Licences) and needs to be re-defined in consonance with the Electricity Act, 2003 and hence the amendment to the existing sub-section (b) (1) of section 2 of the Andhra Pradesh Electricity Duty Act, 1939 is proposed.

Sub-section (1) of section 3 of the Andhra Pradesh Electricity Duty Act, 1939 provides for levy of electricity duty at the rate of six paisa per unit on all the sales of electrical energy by the licensee to the consumers other than Railway and Central Government. Electricity duty at the rate of Six paisa per unit on all the sales of electrical energy is in force since 1994 and needs revision time to time in order to compensate the substantial revenue loss to the State Government. Further, the Government have social obligations in providing assistance to power sector and there is imperative need to augment revenue by tapping all available sources. The electricity duty in others States viz., Maharashtra, Madhya Pradesh, Karnataka, Odisha, Tamilnadu, West Bengal, Gujarat and Kerala is on current consumption charges. Hence, an amendment to the rate of levy of duty is proposed as against "six paisa" to "the rate notified by the State Government from time to time for different consumer categories".

Therefore, the Government have decided to propose the amendments to the existing sections of 2(b)(1) and 3(1) of Andhra Pradesh Electricity Duty Act, 1939.

This Bill seeks to give effect to the above decisions.

**BALINENI SRINIVASA REDDY,**
MINISTER FOR ENERGY & ENVIRONMENT,
FOREST, SCIENCE AND TECHNOLOGY..

## MEMORANDUM UNDER RULE 95 OF THE RULES OF PROCEDURE AND THE CONDUCT OF BUSINESS IN THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

The Andhra Pradesh **Electricity Duty (Amendment) Bill, 2020,** after it is passed by the Legislature of the State, may be submitted to the Governor to reserve the Bill for the consideration and assent of the President of India under Article 254 (2) of the Constitution of India.

**BALINENI SRINIVASA REDDY,**
MINISTER FOR ENERGY & ENVIRONMENT,
FOREST, SCIENCE AND TECHNOLOGY.

**P. BALAKRISHNAMACHARYULU,**
Secretary to State Legislature.

# ఆంధ్రప్రదేశ్ బిల్లులు

## ఆంధ్రప్రదేశ్ శాసనసభ

ఈ క్రింది బిల్లు ఆంధ్రప్రదేశ్ శాసనసభలో
2020, డిసెంబర్ 2వ తేదీన ప్రవేశపెట్టబడినది.

## 2020లోని 30వ శాసనసభ బిల్లు

**ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939ను ఇంకనూ సవరించుటకైన బిల్లు.**

భారత ప్రజారాజ్యపు డెబ్బైఒకటవ సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనమండలిచే ఈ క్రింది విధముగా శాసనము చేయబడినది:-

1. (1) ఈ చట్టమును ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) చట్టము, 2020 అని పేర్కొనవచ్చును. సంగ్రహనామము మరియు ప్రారంభము.

(2) ఇది రాష్ట్ర ప్రభుత్వము అధిసూచన ద్వారా నియతము చేయునట్టి తేదీన అమలులోనికి వచ్చును.

2. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939 (ఇందు ఇక మీదట ప్రధాన చట్టమని పేర్కొనబడు)లోని 2వ పరిచ్ఛేదములో ఖండము (బి) యొక్క ఉప-ఖండము (i)కు బదులుగా ఈ క్రింది దానిని ఉంచవలెను, అదేదనగా,- 2వ పరిచ్ఛేదమునకు సవరణ. 1939లోని 5వ చట్టము.

"(i) విద్యుత్ చట్టము, 2003లోని 14వ పరిచ్ఛేదము క్రింద లైసెన్సు గ్రాంటు చేయబడిన వ్యక్తి;" 2003లోని 36వ కేంద్ర చట్టము.

3. ప్రధాన చట్టములోని 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1)లో "విద్యుత్ యూనిటు ఒక్కంటికి ఆరుపైసల రేటు చొప్పున లెక్కించిన సుంకం" అను పదములకు బదులుగా "వేరు వేరు వినియోగదారు కేటగిరీలకు ఆయా సమయాలలో రాష్ట్ర ప్రభుత్వముచే అధిసూచించబడిన రేటు చొప్పున లెక్కించిన సుంకం" అను పదములను ఉంచవలెను. 3వ పరిచ్ఛేదమునకు సవరణ.

## ఉద్దేశాలు-కారణాలు

విద్యుత్ చట్టము, 2003ను తీసుకురావడానికి ముందు విద్యుత్ సరఫరా పరిశ్రమ, మూడు శాసనములు అనగా భారత విద్యుత్ చట్టము, 1910, విద్యుత్ (సరఫరా) చట్టము, 1948, విద్యుత్ నియంత్రణ కమీషన్ల చట్టము, 1998 ద్వారా నియంత్రించబడినది.

భారత విద్యుత్ చట్టము, 1910, భారతదేశములోని విద్యుత్ సరఫరా పరిశ్రమ కొరకు మౌలిక స్వరూపాన్ని రూపొందించింది. అది అప్పుడు శైశవావస్థలో ఉండినది. సదరు చట్టమును, ప్రైవేటు లైసెన్సుదారుల ద్వారా విద్యుత్ పరిశ్రమ వృద్ధికి ఉద్దేశించడమైనది మరియు అది ఒక నిర్దిష్ట ప్రాంతంలో విద్యుత్ సరఫరా చేయగలిగియుండిన లైసెన్సుదారులకు వీలుకల్పించింది. విద్యుత్ సరఫరాకు సంబంధించి తీగలను వేయడం మరియు ఇతర పనుల కొరకు ఒక చట్టబద్ధమైన స్వరూపాన్ని కూడా అది రూపొందించింది.

ఉత్పత్తి, ప్రసారం మరియు పంపిణీలో ప్రైవేటురంగ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే విధానంతో మరియు నియంత్రణ బాధ్యతలను ప్రభుత్వము నుండి వేరుచేసి నియంత్రణా కమీషన్లకు అప్పగించు ఉద్దేశ్యముతో ప్రస్తుతమున్న విద్యుత్ శాసనములకు బదులుగా ఒక కొత్త శాసనమును తీసుకురావలసిన అవసరం ఏర్పడింది. విద్యుత్ బిల్లు, 2001 పార్లమెంటు ఉభయ సభలచే ఆమోదించబడి 2003, మే 25వ తేదీన మాన్యశ్రీ భారత రాష్ట్రపతి ఆమోదాన్ని పొందింది మరియు అది విద్యుత్ చట్టము, 2003 (2003లో 36వది)గా శాసన సంపుటిలో చేరింది. తత్ఫలితంగా మరియు తదనుసారంగా భారత విద్యుత్ చట్టము, 1910, విద్యుత్ (సరఫరా) చట్టము, 1948, విద్యుత్ నియంత్రణ కమీషన్ల చట్టము, 1998 లను రద్దు చేయడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లైసెన్సుదారులచే విద్యుచ్ఛక్తికి సంబంధించి కొన్ని అమ్మకములు మరియు వినియోగంపై సుంకంను విధించుటకొరకై ఒక చట్టము 1-4-1939 నుండి అమలులో ఉన్నది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టం, 1939లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (బి)(i) లైసెన్సుదారుని, "విద్యుత్తును సరఫరా చేయుటకు భారత విద్యుత్ చట్టము, 1910లోని భాగము-II క్రింద లైసెన్సునీయబడిన కంపెనీ లేదా స్థానిక ప్రాధికార సంస్థతో సహా ఎవరేని వ్యక్తి లేదా విద్యుత్ సరఫరా చేయుటకు సదరు చట్టములోని 28వ పరిచ్ఛేదము క్రింద రాష్ట్ర ప్రభుత్వ మంజూరు పొందిన కంపెనీ లేదా స్థానిక ప్రాధికార సంస్థతో సహా ఎవరేని వ్యక్తి"గా నిర్వచిస్తుంది. ఈ లైసెన్సుదారు నిర్వచనము, రద్దు చేయబడిన భారత విద్యుత్ చట్టము, 1910 (3వ పరిచ్ఛేదము లైసెన్సుల (గ్రాంటు)నకు అనుగుణముగా ఉన్నది. ఆ విధంగా విద్యుత్ చట్టము, 2003తో మిళితమవుతూ లైసెన్సుదారుని తిరిగి నిర్వచించడమైనది మరియు అందుచేత ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 2వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (బి)(i)ను సవరించాలని ప్రతిపాదించడమైనది.

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 3వ పరిచ్ఛేదపు ఉప-పరిచ్ఛేదము (1), రైల్వే మరియు కేంద్ర ప్రభుత్వము కాకుండా వినియోగదారులకు లైసెన్సుదారు ద్వారా అన్ని విద్యుచ్ఛక్తి అమ్మకములపై యూనిటు ఒక్కింటికి ఆరు పైసల రేటు చొప్పున విద్యుత్ సుంకంను విధించుటకు వీలు కల్పిస్తుంది. అన్ని విద్యుచ్ఛక్తి అమ్మకములపై యూనిట్ ఒక్కింటికి ఆరు పైసల రేటు చొప్పున విద్యుత్ సుంకం, 1994 నుండి అమలులో ఉన్నది మరియు రాష్ట్ర ప్రభుత్వమునకు గణనీయంగా కలుగు రెవెన్యూ నష్టాన్ని పూరించడానికై దానిని పెంచవలసిన అవసరమున్నది. అంతేకాకుండా, విద్యుత్ రంగానికి సహాయాన్ని అందించవలసిన సామాజిక బాధ్యతను ప్రభుత్వము కలిగివుంది మరియు లభ్యంగా ఉన్న అన్ని వనరులను ఉపయోగించుకొనుట ద్వారా రెవెన్యూను పెంచుకొనుట అనివార్యమైనది. ఇతర రాష్ట్రాలలో అంటే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, కర్ణాటక, ఒడిషా, తమిళనాడు, పశ్చిమబెంగాల్, గుజరాత్ మరియు కేరళలో విద్యుత్ సుంకం ప్రస్తుత వినియోగ చార్జీలపై ఉన్నది. అందుచేత, "ఆరు పైసల"కు ప్రతిగా "వేరువేరు వినియోగదారు కేటగిరీలకు ఆయా సమయాలలో ప్రభుత్వం అధిసూచించిన రేటుకు" సుంకం విధింపు రేటును సవరించాలని ప్రతిపాదించడమైనది.

కనుక ప్రభుత్వం, ప్రస్తుతమున్న ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం చట్టము, 1939లోని 2(బి)(i) మరియు 3(1) పరిచ్ఛేదములకు సవరణలను ప్రతిపాదించాలని నిర్ణయించింది.

ఈ బిల్లు పై నిర్ణయాలను అమలుపరచుటకు ఉద్దేశిస్తున్నది.

బాలినేని శ్రీనివాస రెడ్డి
విద్యుత్, అడవులు, పర్యావరణం,
సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి

**ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాప ప్రక్రియ మరియు నిర్వహణ నియమావళిలోని 95వ నియమము క్రింద వివరణ.**

ఆంధ్రప్రదేశ్ విద్యుత్ సుంకం (సవరణ) బిల్లు, 2020ను రాష్ట్ర శాసనమండలి యొక్క ఉభయ సదనములు ఆమోదించిన పిమ్మట, గవర్నరు, భారత సంవిధానము యొక్క 254(2)వ అనుచ్ఛేదము క్రింద రాష్ట్రపతి పర్యాలోచన మరియు అనుమతి నిమిత్తము ప్రత్యేకించవలెను.

బాలినేని శ్రీనివాస రెడ్డి
విద్యుత్, అడవులు, పర్యావరణం,
సైన్స్ మరియు టెక్నాలజీ శాఖ మంత్రి

పి. బాలకృష్ణమాచార్యులు,
రాష్ట్ర శాసనమండలి కార్యదర్శి.

Printed by the Commissioner of Printing at A.P. Legislative Assembly Printing Press, Amaravati.